9.	PV/05002/78	కంట్రోల్ యూనిట్లతోపాటు గల ఆటోమాటిక్ స్మోక్/హీట్ డిటెక్టర్, అలారం సిస్టం	1 సెట్టు	10
10.	PA/05003/78	మల్టిచానెల్ టేప్‌రికార్డర్	1 నెంబరు	20
11.	PA/10000/78	ఎస్. ఎం. & డబ్లు. టేప్‌రికార్డర్ల కొరకు టేప్ సిస్టం క్యాలిబ్రేటర్	1 „	10
12.	PA/30000/78	ఆన్ బోర్డబుల్ పవర్ నమోదు సిస్టం 20 కె. వి. వి.	1 సెట్టు	20
13.	FE/20001/78	న్యూమ్యాటిక్ వాటర్, వైర్ లోప్ పాయిస్ట్— చేర్పేరుతెపు సీటలవి.	6 నెంబరు	20
14.	FE/05004/78	పిర్ట్ ఇంటర్‌వల్స్ వద్దఅవ్వర్ విండ్ అబ్జర్‌వేషన్స్ కొరకు జెంస్సియర్స్	50 „	10
15.	FE/05005/78	స్పెషల్ సిమ్యోట్రిక్ ల్యాటెక్స్ రబ్బర్ టెలూన్స్, 1200 గ్రా.	100 „	10
16.	FE/05006/78	అనవరమైన ఫ్రీక్వెన్సీకన్న రిజెక్ట్ ఫ్లగిన్‌ల్‌తోపాటుగల 250MHZ యూనివర్సల్ కౌంటర్	1 „	10
17.	FE/05015/78	మాడెమ్స్	10 „	20
18.	FE/05007/78	ప్రొటెక్టెడ్ గ్రాఫిక్‌డిస్ప్లేసిస్టమ్	40 „	20
19.	FE/05008/78	పాలిస్టిక్స్‌లోతెడ్ కేబుల్	500 మీటర్స్	10
20.	FE/05014/78	డిజిటల్ టేప్‌రికార్డర్	1 నెంబరు	20
21.	FE/05009/78	సి—బ్యాండ్ కోయాక్సియల్ మ్యాగ్‌నెట్రాన్ మరియు దాని పరికరాలు.	1 „	20
22.	FE/05010/78	డిజిటల్ ప్రింటర్—200 లైన్స్/Sec	1 „	10
23.	FE/05011/78	అన్ని పరికరాలు మరియు విడి భాగాలతోపాటు వైబ్రేషన్ డైరెక్ట్ రీడింగ్ కౌంటర్.	1 „	20
24.	FE/10001/78	నాయిస్ జనరేటర్	1 „	10
25.	FE/10002/78	ఫ్రీక్వెన్సీ కౌంటర్ డి. సి.నుండి 2500 MHZ	1 „	10
26.	FE/05012/78	ట్రూ ఆర్.ఎం.ఎస్. వాల్ట్ మీటర్	1 „	10
27.	FE/05013/78	వైడ్ పెర్సిటివ్ ఫ్రీక్వెన్సీ కౌంటర్ 10 MHZనుండి 1 GHZ	1 „	10
28.	FE/05019/78	ఫ్రీ— యాంప్లిఫైయర్స్ & మల్టీ కప్లర్స్	6 „	10

టెండరు ఫారములకొరకు పైన ప్రతి జటము తెదురుగా తెలియుపర్చిన టెండరు ఫీజును చెల్లించి హెడ్, పర్చేజ్ అండ్ స్టోర్సు, ఎస్. హెచ్. ఎ.ఆర్. సెంటర్ (ఇ. ఎస్.ఆర్.ఒ శ్రీహరికోట రేంజ్ పోస్టాఫీసు, పిన్—524124, నెల్లూరుజిల్లా (ఆం. ప్ర.)నుండి టెండరు ఫారములు మరియు వివరమైన స్పెసిఫికేషన్లు పొందవచ్చును. టెండరు పేపర్లు కోరినప్పుడు రిపరెన్సు నంబరును తెలియుపర్చుట లేదు. ఎస్.హెచ్.ఎ.ఆర్ సెంటర్ వారి పేర్పొందిన క్రాస్ చేయబడిన ఇండియన్ పోస్టల్‌ఆర్డర్లు మాత్రమే అంగీకరించబడును. పని దేశంలో ఉత్పత్తి జటములకు దిగుమతి రెస్పెన్సు పర్చియు చేయబడును

పర్చిచేయబడిన టెండర్లు 1 నుండి 12 వరకుగల జటములకు 1978 జూన్ 15 వ తేది సా. 2 గం. ల వరకున్నూ మరియు 13 నుండి 28 వరకు గల జటములకు 1978 జూన్ 29 వ తేది సా. 2 గం. ల వరకున్నూ చేరునట్లు పంపవలెను. టెండర్లు పైన తెలిపిన తేదీలలో క్రమపరుచబడు సా. 2.30 గం. లకు తెరువబడును. DAVP 643 (85)/78

డాక్టరుకబుర్లు

కడుపులోని క్రిములు-4

గత వారాలలో వ్రాసిన వ్యాసాలలో కడుపులోని క్రిములు ఇతరులకి వ్యాపించేవిధానాలను గురించి, తెలుసుకొంటూ కడుపులోని క్రిములలో ముఖ్యమైన రవుండ్‌వర్మ్, హుక్‌వర్మ్‌లను గురించి తెలుసుకొన్నాము. ఈవారం పరుపులో ఉండే ఇతర క్రిములను గురించి తెలుసుకొందాము.

పిన్‌వర్మ్స్ (నులిపురుగులు)

ఈ క్రిములు ఎర్రసిధారణంగా కనబడేవి. ఇవి మనుష్యుల జీర్ణశయాలలో పేగులో ఒక సమయంలో ఉండేఉండటం సహజం.

ఈ క్రిములు సన్నగా, తెల్లగా చాలా చిన్నవిగా ఉండి, మలంలో విసర్జింపబడతాయి. వీటి సాధారణ నివాసస్థలం మనుష్యుల లోని పెద్దప్రేవులు. ఈ క్రిములు విడివి గా సెంటీ కన్ను ఎక్కువ ఉండవు. వీటలో కూడా ఆడ, మగక్రిములు వేర్వేరుగా ఉంటాయి. ఆడక్రిములు రాత్రివేళలో అవసద్వారం వద్ద తమ గ్రుడ్లను పెడతాయి.

ఈ గ్రుడ్లు చర్మంలోనికి పాకటంమొదలయ్యేసరికి రోగికి దురదపుట్టడం జరుగుతుంది. ఆ దురద వచ్చినప్పుడల్లా గోకటం వల్ల గోళ్ళలోకి ఈ గ్రుడ్లు చేరతాయి.

అలా మరి చిన్న గోళ్ళను కొరకటం ద్వారానైనా, ఆహారం తీసుకునే సమయంలోనైనా ఈ గ్రుడ్లు లోగి జీర్ణశయంలోనికి ప్రవేశిస్తాయి. అక్కడ ఈ గ్రుడ్లు పెద్ద క్రిములుగా మారతాయి.

ఈ క్రిములవల్ల వచ్చే అపాయాలేమిటి?

ఈ క్రిములు ఎక్కువగా ఉన్నప్పుడులవల్ల పేగులు, ఆడపిల్లల జననేంద్రియాలలో దురద, వికారాలు, ఆకలిలేమి మొదలయినవి వీర్పడవచ్చును.

ఈ క్రిముల సంఖ్య ఎక్కువ అయి, అపెండిక్స్‌లో ద్వారబంధ మేర్పడినప్పుడు "అపెండిసైటిస్" కారణానికి అవకాశం ఉంటుంది.

ఈ క్రిముల ప్రత్యేకత ఏమిటంటే, ఆ రోగి నుంచి విసర్జింపబడిన గ్రుడ్లు తిరిగి ఆ రోగిలోని ప్రవేశించి మరలా పెద్దక్రిములుగా మారుతూ ఉండటమే! దీనిని ఆంగ్లంలో "రి-ఇన్‌ఫెక్షన్" అంటారు.

ఈ క్రిములను నివారించటం ఎలా?

సాధారణంగా ఈ క్రిములు కుటుంబంలోని అందరుపిల్లలలోనూ ఒకే సమయంలో ఉండే అవకాశం ఎక్కువ. కాబట్టి ఈ క్రిముల నిరోధానికి మందులు వాడినప్పుడు ఇంటిల్లపాదీ ఒకేసారిగా ఈ మందులు వాడేటట్లయితే ఒకరినుంచి మరొకరికి ఈ క్రిములు సోకకుండా తగ్గుతుంది.

అదేగాకుండా వ్యక్తిగత పరిశుభ్రత వల్ల ఈ క్రిములకి చేరకుండా చూసుకోవచ్చును ముఖ్యంగా వంట చేసేటప్పుడు, ఆరునెలల కొకసారైనా మలపరీక్ష చేయించడం అవసరం.

వంట చేసేవారి గోళ్ళలోని మలినం ద్వారా ఇతరులంతా క్రిములు చేరే అవకాశాన్ని అగ్గించటానికిగాను, వారి గోళ్ళను ఎప్పటికప్పుడు రైటా పరిగా కత్తిరించి జేయాలి.

ఈ రోగానికి మందిచ్చినంతనే "సైవరజీసిన్ టిబ్" ఈ మందును రోజూ రాత్రి పూట పడుకునేముందు రెండు చెంచాలు తీసుకోవాలి. ఇలా ఏడురోజులపాటు తీసుకున్నట్లయితే రాత్రి పూట పడుకునేముందు రెండు చెంచాలు తీసుకోవాలి. ఇలా ఏడురోజులపాటు తీసుకొని, ఏదైనా ఉదయం విరేచనానికి అవుతుందనగానీ, వెళ్ళకపోయినా పట్టేటట్లుగానీ తీసుకోవాలి.

ఒకనెలరోజుల తర్వాత తిరిగి మలపరీక్ష చేయించుకొని, దానిలో ఈ క్రిముల గ్రుడ్లు ఉన్నాయని తేలితే మందులో ఇదేవిధంగా మందు వాడాల్సి ఉంటుంది.

పై విధానాలే గాకుండా రోగుల గోళ్ళను కత్తిరించుకోవటం, మలవిసర్జన ప్రదేశాలకు వెళ్లి వచ్చినప్పుడు పాదరక్షలు ధరించటం, ఆ ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవటం, అండర్‌వేర్ మొదలయిన వాటిని బాగా వేడినీళ్ళలో ఉడికించి ఆరవేసి తర్వాత వాడటం మొదలయిన వాటిద్వారా ఈ క్రిములను తిరిగి రాకుండా చూసుకోవచ్చును.

-డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

'దీనదయాళ్ పురం' పేరుతో గృహాల నిర్మాణం
ఆర్. ఎస్. ఎస్. నిస్వార్థ సేవ

నాగరికత అంటే ఏమిటో తెలియని, తరతరాల పంథ్యలేని అవకాశాలు, అధికభాగం చేసిన పట్ట అవమానాలు జీవించేవారు కొద్దిమంది వ్యవసాయం చేసుకుని జీవితాలని ఆర్జనలో జీవితాలు వెళ్లబుచ్చే ప్రజలున్నది మహబూబ్‌నగర్ జిల్లా. ఈ గ్రామం దివి తాలూకాలో నవజ్రద తీరానికి దగ్గరలో వున్న మారుమూల గ్రామం. నవంబరు 19 ఉన్నపుడే శెల్లి అంటూ ఏదీ లేకుండా తుడిచిపెట్టుకు పోయాయి, ఎడ్లు, బండ్లు, తమ ఆస్తిపాస్తులన్నీ పోగొట్టుకున్న ఈ నిర్భాగ్యుల నవజీవనానికి కంకణం కట్టుకుని ఆర్. ఎస్. ఎస్.వారు ఈ గ్రామాన్ని దత్తుకు తీసుకుని దీన్ని 'దీనదయాళ్‌పురం' అని నామకరణం చేశారు. ఫిబ్రవరి 14వ ప్రారంభించి శీఘ్రగతిని నిర్మాణాలు పూర్తిచేసిన మనవి వీరికి దక్కుతుంది.

ఆధునిక పద్ధతిలో ఆ గ్రామీణులు ఎప్పుడూ, ఎక్కడా చూడని పద్ధతిలో నగరాల్లో నివశించేవారి మాదిరిగా రెండుగదులు దాదాపుపాటు స్నానాల గది, వంటగదొడ్డి చేర్చి పూర్తి సిమెంటు కట్టడంతో నిర్మించారు. ఒక్కొక్క గృహం ఖరీదు రు 9 వేలు అయింది. 8 సెంట్లు వైశాల్యం, 204 చ. అ. వీట నిర్మాణం, సర్వేక్షణ, వీరి లోని సాంకేతిక విద్య పట్టభద్రులు, కార్యకర్తలు చేపట్టారు. ఒక మోడే గాక మొత్తం గ్రామం ఆధునిక పట్టణం మాదిరి చేయాలన్నదే వీరి ధ్యేయం. ఒక ఆసుపత్రి—పైప్రయోగం, దేవాలయం, కమ్యూనిటీ హాలు, అధికారులు అనుమతిస్తే సమీప గ్రామీణులకు ఉపయోగపడేందుకు ఉన్నత పాఠశాల నిర్మాణంకు వీరు పునాదులు త్రవ్వి పనులు సాగిస్తున్నారు. పిల్లకు కూడా విద్యనిస్తామని, ప్రభుత్వం ఈ గ్రామానికి వంచినీటి వసతి, విద్యుత్ సరఫరా సమకూర్చేందుకు హామీ యిచ్చినట్లు, వసతి నిర్వాహకులు పత్రికేయులకు వివరించారు. వీరు తాత్కాలికంగా నిర్మాణంచేసిన ఆసుపత్రిలో నిత్యం 150 నుండి 200 మంది వారందులు తీసుకువెళ్తున్నారు. 10 పడకల ఆసుపత్రి వుంది. డాక్టరు క్షుణ్ణపరిజ్ఞానం ఇందులో పనిచేస్తున్నారు.

నిస్వార్థంగా తమకోరకై పాటుపడుతున్నట్లు గ్రహించిన గ్రామీణులు కూడా మమందుకువచ్చి వీరికి సహాయపడటం దివి తాలూకాలో యిక్కడే జరుగుతున్నట్లు చెప్పబడింది. వీరు వారికి చేతనాలంటూ వీరిగా యివ్వటంలేదు. చేసినదుమాత్రం ఉచితంగా అందరికి యిస్తున్నారు.

ఈ ప్రాంతంలో వీరు రెండు చెరువులు త్రవ్వారు. గ్రామస్థుల కుటుంబాలనుండి కుటుంబానికి ఒక్కరి వంతునే వీరు ఈ పనిలోకి తీసుకుంటున్నారు. ప్రభుత్వం నీట సరఫరా అప్పగిస్తే మేనేజారులోగా పనిపూర్తి చేయగలమని, అనంతరం మరో గ్రామంలో పని చేపట్టగలమని శ్రీ వ్యాసరావారి చెప్పారు.

తుఫాన్ వరదలు మనలకు అమ్మే సిమెంట్‌కి అమ్మకం పన్ను మినహాయింపువున్నా కలెక్టరు కార్యాలయంలో వీలుపడక పన్ను చెల్లించి 4 వేల బస్తాల సిమెంటు, ఇతర సామాగ్రి కొనగలిగా చేశామన్నారు.

(అమ్మకం పన్ను మినహాయింపు బిల్లులు ప్రొడ్యూస్‌చేసిన తరువాత మరుదరా ఇప్పించగలమని, సర్టిఫికేట్లు కోరకు తనవద్దకువస్తే సర్టిఫికేట్లు ఇస్తాని వచ్చిన గుర్తుగా కార్యాలయం కూడా ఒకట ఈ పురంలో పేరు పెట్టుకొన్నారట.

జనసేవా పథకం క్రింద రైతులకు పశువులు, విత్తనాలు, వారు, ఇతర వెనుకబడిన వర్గాలకు కుట్టు మిషన్లు, జీవనోపాధికి కావలసిన వృత్తి పరికరాలు వగైరా అందచేస్తామని, కిసాన్ సేవా పథకం, వైద్యసేవా పథకం, భారతీ సేవాసదన పథకాలు కూడా తాము అమలు చేస్తామని, ఉన్నత పద్ధతి 1500 బస్తాల బియ్యం, పాత బట్టలు 8 లక్షలు, కొత్తది ఒకలక్ష, 50 వేల పాత్రలు, 1500 బాల్బులు, 3 వేల దీపాలు, 1 వెయ్యి ట్రంకుపెట్టెలు, 500 కడవలు, రు 75 వేలు విలువగల మందులు, 46 కుటుంబాలకు వృత్తి పరికరాలు, 11628 రైతులకు విత్తనాలు, అవనిగడ్డలో 10 వేలు, అవకాపల్లిలో 4 వేలు, ఇందరులో 4 వేలు, బావట్లలో 3800, గుంటూరులో 3 వేల మందికి మొత్తం 24800 కుటుంబాలకు అందచేసినట్లు, వేలాది కవాల ఇవనం చేయటం, ఆరువందల నుండి 9 వందల రూపాయలు విలువగల 300 కుటీరాలు వర్షరహిత, అనకాపల్లి, ఇందరు ప్రాంతాల్లో నిర్మించి బాధితులకు పంచారు.

అందరి ప్రశంసలందుకుంటున్న ఆర్. ఎస్. ఎస్. దత్తు తీసుకుని తీర్చి దిద్దిన (మూలపాలెం) దీనదయాళ్‌పురం గ్రామాలు దత్తతు తీసుకున్నవారికి మార్గ దర్శకత్వం వహించినా ఆశ్చర్యం లేదు.

-పిడుగు రామలింగయ్య.

దివితాలూకాలోని నాలి, ఫ్రాన్సిస్‌పురంలో తాత్కాలికపద్ధతిలో తుఫాను తాకిడికి తట్టుకునే రీతిలో దొరబ్జీ తాత ట్రస్టు (బొంబాయి) వారు నిర్మిస్తున్న పక్కా గృహాలు.



దివి తాలూకా నవుపాలెం దత్తు తీసుకుని దీనదయాళ్‌పురం పేరుపెట్టి ఆధునిక పద్ధతులు చేర్చి నిర్మిస్తున్న 100 గృహాలు.

వార్తలు వార్తలు వార్తలు

తిరుపతి

తిరుపతి పట్టణవర్తకుల వ్యాపారస్థులు ఈనెల 14వ తేదీన కదిరి పట్టణవర్తకుల వర్తక సంఘం సెక్రటరీ శ్రీ కె. ఎ. రహమాన్ అధ్యక్షతను సమావేశమై 1978—79 సంవత్సరానికి శ్రీ కె. జాఫర్ సాబ్‌ను అధ్యక్షుడుగా ఎన్నుకొన్నారు. శ్రీ పాయుల్ సాహెబ్ వందన సమర్పణ చేశారు.

ఇండియన్ బాంకు వారిచే ఐదుగ్రామాల దత్తత

కరీంనగర్, మే 21: కరీంనగర్ ఇండియన్ బాంకు బ్రాంచి విలాసాగరం, ఈదుల గట్టుపల్లి, మోతె, కాట్నపల్లి, రుద్రారం గ్రామాలను అభివృద్ధి పరచే ఉద్దేశంతో వివిధ పథకాల అమలుకు తోడ్పడేందుకుగాను దత్తత చేసుకున్నారు.

విలాసాగరం గ్రామంలో 27 మందికి పాడి పశువుల కొనుగోలు నిమిత్తం సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ రు. 72,900 మంజూరు చేసింది. కోళ్ళ పెంపకం నిమిత్తం హరిజన సేవా సహకార సంస్థ, వెనుకబడిన తరగతుల సేవా సహకార సంస్థ కలిసి పదివేల రూపాయల ఆర్థికసహాయం మంజూరు చేసింది.

ఈదులగట్టెపల్లి గ్రామంలో 39 గొర్రెల పెంపకం యూనిట్టుకు రు. 31000 లు జిల్లా హరిజన సేవా సహకార సంస్థ, వెనుకబడిన తరగతుల సేవా సహకార సంస్థ వారు కలిసి ఆర్థిక సహాయం చేశారు. విద్యుదీకరణ కొరకు నల్గురికి పన్నెండు వందల చొప్పున రుణ సౌకర్యం లభించింది.

మోతె గ్రామంలో వెనుకబడిన నేత పని వారికి మగ్గాలు కొనుగోలు చేసుకోవడానికి ఐదుగురికి పైయ్యేసి రు. ల చొప్పున వెనుకబడిన తరగతుల సేవా సహకార సంస్థ ఆర్థిక సహాయం చేసింది.

ఇండియన్ బ్యాంకు జిల్లా హరిజన సేవా సహకార సంస్థ, వెనుకబడి తరగతుల సేవా సహకార సంస్థలకు ప్రత్యక్ష రుణంక్రింద రు. 5 లక్షలు మంజూరు చేసింది.

కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మహిళా విభాగం కన్వీనర్ శ్రీమతి గాంధి రాజేశ్వరమ్మ ఇందిరా కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు నేడిక్కడి నిడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

శ్రీమతి ఈశ్వరమ్మ ఈ మేరకు తన రాజీనామా లేఖను కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శికి పంపినట్లు పేర్కొన్నారు.

తనతోపాటు ఆరుగురు మహిళా విభాగం కార్యకర్తలు కూడా చేరుతున్నట్లు స్పష్టపరచారు.

ముద్దనూరు

గొప్ప గాంధేయువాది, దేశభక్తుడు అయిన మాజీ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి అలియాస్ 73వ జన్మదినోత్సవం సందర్భంగా జమ్మలమడుగు తాలూకా జనతా పార్టీ కార్యదర్శి శ్రీ జి. రఘురామిరెడ్డి నేడు అయనకు సన్మానం లభించారు.

గాంధేయవాది, దేశభక్తుడు అయిన శ్రీ వి. వి. గిరి మాజీ రాష్ట్రపతి "అడ్వొకేట్" జనతాపార్టీ అధ్యక్షుడుగా నియమించబడడం రాష్ట్ర ప్రజలు గర్వించదగిన విషయమని జమ్మలమడుగు తాలూకా జనతా పార్టీ కార్యదర్శి శ్రీ జి. రఘురామిరెడ్డి నేడు హర్షం ప్రకటించారు.

ఎల్లారెడ్డిలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

నిజామాబాదు జిల్లా ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో జూన్ 6వ తేదీన నేత్ర రోగులకు పరీక్షించి, ఆపరేషనుకు శస్త్ర చికిత్సలు జరుపుతామని, ఉచితంగా మందులు పదుపాయాలు, కళ్ళజోళ్ళ వీర్పాటు చేయడం జరిగిందని హైదరాబాదు సరోజినీదేవి కంటి ఆస్పత్రి డాక్టర్లు శస్త్ర చికిత్సలు లయన్స్ క్లబ్బువారి ఆధ్వర్యంలో జరుపుతారని శ్రీ పి. ఎస్. ఎల్. శర్మ తెలియజేశారు

మహబూబ్‌నగర్ వయోజన విద్యాకేంద్రాలు

మహబూబ్‌నగర్, మే 21 మహబూబ్‌నగరంలో 3 వయోజనులపాఠశాలలు 2 స్త్రీ యోజన విద్యాకేంద్రాలు చక్కగా నడుస్తున్నాయి. పలకలు బాంతర్లు, పుస్తకములు వయోజనుల కోసం నెహ్రూ యువజన కేంద్రంవారు పంచారు ఈ కేంద్రంలో యువజనులు చాలమంది అక్షరాస్యత సాధించారు. ఉపాధ్యాయవర్గం ఉచితసేవ చేస్తున్నారు అయితే ప్రేమత్వం ప్రోత్సాహం చూపడంలో గాని, ఉపకార వేతనాలు విడుదల చేయుటంలో గాని జాప్యం జరుగుతూంది. యువజనస్వామి శ్రద్ధను కనుపరుస్తారని జాతీయ వయోజన విద్యాకేంద్రం తరపున కార్యదర్శి గాంధీరాజ కోరుతున్నారు.

డి.పి.ఆర్.ఒ. వెంకటేశ్వర్లు అకస్మిక మరణం

అనంతపురం, మే 21: శ్రీ పైడి వెంకటేశ్వర్లు (జిల్లా పౌర సంబంధ సమాచార శాఖాధికారి) 15వ తేదీ సోమవారము రాత్రి గుండెపోటువల్ల మరణించారు. వీరికి 5 గురు కొమారులు, 4 గురు కూతుళ్లు గలరు. వీరు మాజీ పార్లమెంటు మెంబరు, దివాదాయశాఖ కమిషనరు శ్రీ పైడి లక్ష్మయ్య కొమారుడు. లోగడ కడప కలెక్టరుగా పని చేసి ప్రస్తుతం రాష్ట్రపతికి అంతరంగిక కార్యదర్శిగాఉన్న శ్రీ పి. యల్. నంజీవరెడ్డి సోదరుడు.

జిల్లా పౌర సంబంధ సమాచార శాఖ సీనియరు డిప్యూటీ డైరెక్టరు శ్రీ టి. అప్పయ్య అధ్యక్షతను సమాధిపై శ్రీ పైడి వెంకటేశ్వరులు కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. (స్వ. వి)

సిద్ధవటంలో అగ్ని బాధితులకు సహాయము

సిద్ధవటం తాలూకా పోబురం, ఇనుకపల్లె గ్రామాలలో యిటీవల అగ్ని ప్రమాదంలో 80 గృహాలు దగ్ధమై గ్రామస్థులకు సుమారు రు. 2,05,000 లు నష్టం వంటి వించిందని అంచనా వేశారు. శ్రీ ఎన్. టి. తిరి, కడపజిల్లా కలెక్టరు, రాజంపేట సబ్ కలెక్టరు శ్రీ వి. అప్పారావు అగ్నిప్రమాదాలు గురియైన లుండ్లను దర్శించి అగ్ని బాధితులకు పరామర్శించి, సత్వర సహాయ చర్యలు వీర్పాటు చేశారు. సిద్ధవటం తాసీల్దారు శ్రీ ఎం. అరుణాచలం అగ్ని బాధితులకు రు. 12,000 లు అర్థిక సహాయంగా పంపించారు. అగ్ని బాధితులకు బియ్యం, పేలపిండి పంపించడమే కాకుండా ఇండ్లు కట్టుకొనటానికి తాటిచెట్లు కూడా కావలసిన వారికి తరవరా చేస్తారు.

నిజాం ఆభరణాలు 23, 24 తేదీలలో తనిఖీకి అనుమతి

హైదరాబాదు, మే 21: నిజాంకు చెందిన 37 అభరణాలను బొంబాయిలో ఈ నెల 23, 24 తేదీలలో తనిఖీ చేసుకునేందుకు బెంగుళూరు వ్యాపారి శ్రీ పీటర్ జాసిన్ శిర్నందెజ, అక్కడి దుబాయి కలెక్టరు, న్యాయ సలహాదారు నయీద్ పదతల్లో హాసినిస్‌కు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అనుమతి నిచ్చింది.

హైకోర్టు డివిజన్ బెంచి న్యాయమూర్తులు శ్రీ కె. మాధవరెడ్డి, శ్రీ టి. నరసింగరావు ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేశారు ఆభరణాలు బొంబాయిలో ఒక బ్యాంకులో భద్రపరచబడిఉన్నాయి. వాటికి శిర్నందెజ రు 20 కోట్ల 25 లక్షలు ఇవ్వజూపారు. ఆ మొత్తం డిపాజిట్ కూడా చేశారు.

తనికీ చేశాక అభరణాలను తిరిగి బ్యాంకులోని భద్రపరచాలని హైకోర్టు ఉత్తర్వు చేసింది. కోర్టు నియమించే ఇద్దరు కమీషనర్లు లాకరుకు సీలు వేయాలని ఆదేశించింది

దినఫలం

22-5-78 సోమవారం

ఈ నం 1900 జ్యేష్ఠ మాసం 1 మేషం: అందోళన కలుగుతుంది. ఆరోగ్యం బాగుండదు. అనవసరమైన వ్యయం చేస్తారు.

వృషభం: ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.

మిథునం: రాజకీయ వ్యవహారాల్లో త్రుటి కలుగుతుంది. వృత్తిలో పిటవారి పోటి పెరుగుతుంది.

కర్కాటకం: విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. సాహిత్య వ్యవహారాలు బాగుంటాయి.

సింహం: మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది. బంధుమిత్రులను కలుసుకుంటారు.

కన్య: మంతోషకరమైన వార్తలను వింటారు. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి.

తుల: వ్యాపారంలో ముఖ్యమయిన వ్యక్తులను కలుసుకుంటారు. కుటుంబ సంతోషం లభిస్తుంది.

వృశ్చికం: మీ కార్యక్రమాల్లో అనుకూలమయిన మార్పులు వస్తాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది.

ధనుస్సు: మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. ఆరోగ్యం బాగుండదు. శ్రమ కలుగుతుంది.

మకరం: వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహిత్య వ్యవహారాలు బాగుంటాయి.

కుంభం: ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు.

మీనం — అనుకూలమయిన వార్తలను వింటారు. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

-మహేష్

షార్ హాండ్ పరీక్షా ఫలితాలు

(2వ పేజీ తరువాయి)

సెకండ్ క్లాస్

అనంతపూర్:—40917 మాత్రం.
ప్రొద్దుటూరు:—43974 44013
నంద్యాల:—ఎవరూ పాస్ కాలేదు.
నంగల్:—ఎవరూ పాస్ కాలేదు.
విజయవాడ:—ఎవరూ పాస్ కాలేదు
నల్గొండ:—49965 974 978 982 984 మరియు 986.
కరీంనగర్:—51355 356 364 372 373 377 382 400 మరియు 51416.
మహబూబ్‌నగర్:—52010 మాత్రం.
నవజర్త:—52122 120 126 137 మరియు 140.
ఖమ్మం:—53293 మరియు 53294.
కొత్తగూడెం:—53742 మాత్రం.
హైదరాబాదు:—71670 671 698 709 733 738 739 703 758 773 మరియు 790.

అకౌంటెన్సీ హైయర్ గ్రేడ్

పాస్ క్లాస్

ఎవరూ పాస్ కాలేదు.

సెకండ్ క్లాస్

అనంతపూర్:—ఎవరూ పాస్ కాలేదు.
ప్రొద్దుటూరు:—44079 మాత్రం.
వరంగల్:—48135 మాత్రం
నిజామాబాద్:—48312 మాత్రం.
నల్గొండ:—49957 మాత్రం.
కరీంనగర్:—ఎవరూ పాస్ కాలేదు.
మహబూబ్‌నగర్:—52002 మాత్రం.
నవజర్త:—ఎవరూ పాస్ కాలేదు.
ఖమ్మం:—ఎవరూ పాస్ కాలేదు.
కొత్తగూడెం:—53762 మాత్రం.
హైదరాబాదు:—71806 మాత్రం

వివాహాలు

వరంగల్లు శ్రీ కిషన్ కాలనీ వాస్తవ్యులు శ్రీ బండారు చంద్రమౌళీశ్వరరావు ద్వితీయ పుత్రుడు చిరంజీవి భవశ్యేశ్వరావుకు, హైదరాబాదు వాస్తవ్యులు శ్రీ కొమరగిరి జయగోపాలరావు చతుర్థపుత్రిక చిరంజీవి భాగ్యవతి విజయలక్ష్మికి నేటి ఉదయం హైదరాబాదు నారాయణగూడ వి.వి. హాస్టలులో వివాహం జరిగింది. అనేకమంది పెద్దలువచ్చి వధూవరులను ఆశీర్వదించారు.

డిప్టీ జైలు సూపరింటెండెంట్ శ్రీ మూల్సూరు రావారావు కుమారుడు చిరంజీవి నాగరాజుకు హైదరాబాదు పోలీస్ ఆఫీసుసూపరింటెండెంట్ శ్రీ కోదూరి వేణుగోపాల్ కుమార్తె చిరంజీవి సౌభాగ్యవతి వివాహానికి నేటి ఉదయం చిక్కడపల్లిలోని పి. అండ్ టి కాలనీలో వివాహం జరిగింది. నూతన వధూవరులను అనేకమంది పెద్దలు ఆశీర్వదించారు.

లేఖలు

నిరుద్యోగ సమస్య

అర్యా, 1975 సం.లో జం. ప్రపర్షిక్ పరీక్షకు హాజరయిన గ్రూప్ 4 పరీక్షల క్రింద గుమాస్తా —టైపిస్టు ఉద్యోగాలకి ప్రకటించి సుమారు ఒక లక్ష మంది నుండి ఒక్కొక్కరి రూపాయలు రుసుము వసూలు చేసి, 1976 సం.లో రిజల్టు వచ్చింది. ప్రాథమికపరీక్షలో కొందరిని ఎట్టకేలకు 1978 సం. ప్రారంభములో కేవలం 800 మందిని స్టిపెండరీ న్యాయంగా ఎన్నుకుని, వారికి వ్యక్తిగతంగా సమన్లు హైదరాబాదులకి ఫలానా శాఖాధిపతి కార్యాలయంలో చేశారు—వెళ్లినా అపాయింట్‌మెంటు ఆర్డరు పుచ్చుకోకపోతే మరొకరికి అవకాశం కూడా వస్తుందని చెప్పారు. గత దశాబ్దంగా నిరుద్యోగంలో సతమతమవుతున్న నాలాంటి వారు దీన్నొక వరంగా భావించి వెంటనే హైదరాబాదు రాజధాని వెళ్ళారు.

హైదరాబాదులో సరిగ్గా సదరు శాఖాధిపతి కార్యాలయములో విచారిస్తే, గత పరిక్షా విశేషాలు మీ జిల్లాపోలీసు వారు రిపోర్టు పంపిన తరువాత కాబోయే 'లంటారు' అని మరో రెండునెలలు వేచివేసి, అన్నిరిపోర్టులు అందినమీదట యిక్కడ తాత్కాలికోద్యోగుల్ని తొలగించి వద్దంటూ క్రొత్త జి. ఒ. వచ్చింది గనుక మిమ్మల్ని యిప్పుడు తీసేస్తాలేరు. వెళ్ళి పరీక్షకమిషన్ ఆఫీసులో మంటూ చల్లగా వారు కబురు చెప్పారు.

పబ్లిక్ పరీక్షా కమిషన్ ద్వారా మమ్మల్ని సెలక్టు చేయించింది ఈ ప్రభుత్వమే! తాత్కాలికోద్యోగులకి కంటిన్యుయేషన్ యిస్తూ, మాకు చిన్న చూపించింది ఈ ప్రభుత్వమే! పాము చావకుండా, కర్ర విరగకుండా పరస్పర దండా విధానాలు రూపొందించే ఈ ప్రభుత్వం ఇక నిరుద్యోగసమస్యనం పరిష్కరిస్తుందని?

గట్టుపల్ల గోపీకృష్ణ, నల్గొండ, కోపూరు, తాలూకా, (నెల్లూరు).

రెండవ వంతెన కావాలి

అర్యా, ఉయ్యూరు పి. బి. ఎం. పట్నీలలకు ఎదురుగా ఎగువపట్నీలు పీడ వంతెన ఉన్నది. ఇది కృష్ణా జిల్లాలో ప్రయాణానరాలకు చాలా ఉపయోగపడుతున్నది.

రిక్షాలు, లారీలు, తాంతర, లారీలను దాటి వెళ్లి రోడ్డు రవాణా సంస్థ బస్సుల గుండరగోళం పిటస్టింట వల్ల వంతెన మీద ప్రయాణికులకు ఏదైనా దుస్సంఘటన జరగవచ్చును. ఒక్కొక్కసారి ట్రాఫిక్ ఆగిపోయేటంతగా అగి పోవుచున్నది. చెరకు సీజనులో ఈ వంతెనను దాటడానికి అవస్థలు పడాలి.

వంతెన పూర్తిగా పడిపోయే వరకు ఏది ఉండక దీనిని వెంటనే బాగు చేయించి మరొక వంతెనను ప్రక్కనే నిర్మించి వన—వే—ట్రాఫిక్‌గా ఏర్పరచి ప్రజలకు ఏ విధమైన ప్రాణ హాని కలుగకుండా చూడవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారికి మనవి చేయుచున్నాను.

పందరి వెంకటబంగారరావు, కాపురూరి నీధి, రామాలయం వద్ద, ఉయ్యూరు (కృష్ణా).



మాడూరి సమస్యలు

(ఈ క్రింది 'మదూరి సమస్యలు' పంపిన వారందరికీ ఒక వెల రోజులపాటు ఆంధ్రప్రతిభ పంపుతాము. నవుకార్యాన్ని బట్టి విజయవాడ — హైదరాబాదు ఎడిషన్‌లలో ఏదో ఒకటి పంపగలము ఈ సమస్య పోస్టుకార్డుల్లో మరువ మాత్రమే! వాసిసంపాదకులు.)

కదిరివారిపల్లె సమస్య

మా వూరికి సరయిన రోడ్డు లేదు.

పి. బాబ్జీ, కదింగొయ్య పేట, పద్మావతి చింతల పూడి, అమలాపురం తాలూకా (తూ. గ.)

లక్నో, మే 21 ప్రజలకు ముఖ్యంగా గ్రామీణప్రాంతాలలోని వారికి త్వరితగతిని న్యాయం చేకూర్చుదానికి లోక్ న్యాయాలయాలవిస్తారానికి త్వరలో తానాన్ని తీసుకురావాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.

మన సినిమాలు

[రు. 10 బహుమతిపొందినదద్దమ]

నిద్రపుచ్చడానికి పాటలెందుకు

నేటిసినిమాల్లో చిన్నపిల్లలను నిద్రపుచ్చడానికి కథచెబుతూ నిద్రపోతూనా అని పాట పాడుతారెందుకు? కథ చెప్పరాదా?

ఒరమళ్ళ వేంకటరమణారెడ్డి, ఎ. కోటపల్లి గారి కుమారుడు, 5—312—1 ఎలిపేరు వరంగల్ తెలంగాణ—506202.

గంటల పంచాంగం

1978 మే 22 సోమవారం

శ్రీ శార్వరి యుక్త నామ సం. వైశాఖ బహుళ పూర్ణిమ సా. 6—47. విశాఖ వ. 11—57, వర్జ్యం వ. 3—33 తె. 4—59 క్ష.

1978 మే 23 మంగళవారం

బహుళ పాడ్యమి వ. 3—27. అనూరాధ వ. 9—31, వర్జ్యం వ. 2—20 తె. 3—56 క్ష.

అయోధ్యకాండ

యూబిజోల పద్మనాభస్వామి

102 వ సర్గ

నవమాన్య నవమానం మాం
అయోధ్యయాం పరంతప !
కోసు శాసిష్యతి పున:
తాదే లోకాంతరం గతే 12

మన గురు దేవుడు కన్న తండ్రిగా అని ఇలాగు చెయ్యాలి ఇది చెయ్యకూడదు అని బోధించేవాడు పరలోకానికి వెళ్లిపోయాడు. ఈ నవమానం మరిగించి అయోధ్యకు వచ్చామనుకో! మనమనటలాగా నాకు కర్తవ్యా కర్తవ్యాలు చెప్పేవా డింక ఎవడున్నాడు?

పితా హ్యేక్ష్య మమర్షణం మాం
పితయాన్యాపి సాంత్వయన్
వాక్యానితాని శ్రావ్యాని
కుత: కర్ణ సుఖావహాన్ 13

మనుషుల నా ప్రవర్తనకు మెరుగు పెట్టే నీతి బోధ చేస్తూ, లాలిస్తూ, పలికిస్తూ, ఇంత మంచివాడు రాముడు అని లోకం పొగిడేటట్టు చేసిన మన ప్రత్యక్ష దైవం పరలోకానికి వెళ్లిపోయాడు. ఇక నేను ఆలాటి శ్రవణ సుఖప్రదములైన మాటలు ఎవరి ముఖాన వినేది తమ్ముడి ?

ఏవ ముక్త్వాతు భరతం
భార్యా మాదాయ రాఘవ:
ఉవాచ శోక సంతప్త:
పూర్ణ చంద్ర నిభాననామ్ 14

భరతునితో ఇలాగని భార్యను చూశాడు. పున్నమి చందమామలాగా వున్నదూ వచ్చె నామాలుని ఆ ముద్దరాలి నెమ్మోము శోక రేఖతో పొగచూరినట్లు అయిపోయింది. ఆ దురవస్థ చూసి రాముడు మరీ మరిగి పోయాడు. వోట లాని మాటలాగా అలా గన్నాడు.

(సశేషం)



రామనుండం, పద్మగల పిల్లి జైజర్ సిటీలో కొత్తగా నిర్మించిన దేవాలయంలో శ్రీ దేవకేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ, ఈనెల 20వ తేదీన్నుంచి జరిగింది. శ్

ఐకమత్య సాధనకు ప్రయత్నం: కాంగ్రెస్ నాయకుల విమర్శ

న్యూఢిల్లీ, మే 21: ఉభయ కాంగ్రెస్‌ల సమైక్యతకు జరుగుతున్న ప్రయత్నాలను కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శులు శ్రీ కె. గోపాల్, శ్రీ సాతయ్ లు జి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దేవరాజ్ అర్స్ ముఖ్యంగా విశేషంగా విమర్శించారు. ఇటీవలి కాంగ్రెస్ రాజకీయ మహాసభ ఆమోదించిన రాజకీయ తీర్మానం ఆశయాలను నమ్ముచేయడానికే మోసపూరిత మైన ఈ ప్రయత్నం జరుగుతోందని వారు వ్యాఖ్యానించారు.

ఒకవంక బొంబాయిలో శ్రీమతి ఇందిరా గాంధీ సమిష్టి నాయకత్వం, పార్టీలోఆంతరిక ప్రజాస్వామ్య సిద్ధాంతాలను అవసరం చేసిన సందర్భంలో వీరికు ముందున్న పనులు వి. ఐ. పి. సి. సమావేశాన్ని నిర్వహించాలని కోరడం ఈ తీర్మానాన్ని కాంగ్రెస్ పార్టీలోని అత్యధిక సంఖ్యాకుల అభిప్రాయానికి వ్యతిరేకమని వీరు అన్నారు. కాంగ్రెస్ వారిలో ఎక్కువమంది సమైక్యతా వాదాన్ని రెండు పార్టీల విలీనం కావాలనే కోరికను పూర్తిగా వదులుకోవాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారని వారు ఉమ్మడి సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

సమైక్యతా వాదులు తీర్మానానికి రెండర్థాలు చెప్తున్నారని, వారికి అవిధంగాచేసే హక్కు లేదని ఈ నాయకులు విమర్శించారు.

'అలా పోయిన ఈ వ్యక్తులు నిజాయితీని పూర్తిగా కోల్పోయి, అధికారానికి అడ్డ త్రోవలను వెతుకుతున్నారు'' అని వీరి ప్రకటనలో విమర్శించారు. సమైక్యత గురించి ప్రతిపాదన రాజకీయేతర అవతలివైపు (ఇందిరా కాంగ్రెస్)నుంచే వస్తోందని వారు స్పష్టంగా కాగలదని హెచ్చరించారు.

పార్టీని అంతంచేయడానికి జరుగుతున్న ఈ ప్రయత్నాలను భారతీ చేయవద్దని రెట్టించిన వుత్సాహంతోనూ తీక్షతోనూ పార్టీని పటిష్టం చేయడానికి పనిచేయమని కాంగ్రెస్ వారిని ఈ నాయకులు కోరారు.

భుట్టోపై తప్పుడు కేసు: సుప్రీం కోర్టులో వాదం

న్యూఢిల్లీ, మే 21: భుట్టోపై పెట్టిన కేసు తప్పుడుకేసేనని, క్రిందికోర్టు విచారణలు జరిపిన వా యుధాతథంగా రికార్డు చేయడం జరగలేద భుట్టోకు తరపున వాదించిన శ్రీ శ్రీ యూహా బక్తియార్ పాకిస్తాన్ సుప్రీం కోర్టులో వాదించారు.

నలుగు సంవత్సరాల క్రితం ఒక రాజకీయ హత్య చేయించారనే ఆరోపణపై భుట్టోకు లాహోర్ హైకోర్టు మరణశిక్ష విధించింది. ఈ తీర్పుపై భుట్టో అప్పీలు విచారణ సుప్రీం కోర్టులో శుక్రవారం వాదు ప్రారంభమైనది.

లాహోర్ హైకోర్టు భుట్టో పిటిషనులో తుభావంతో నడపారించింది, ప్రాసిక్యూషన్ తరపు సాక్ష్యాన్ని కూడా సమ్మతపికి వీలులేదని భుట్టో నాయకుడి వాదించారు.

భుట్టో కోర్టుకు రావడానికి అనుమతి ఇవ్వవలసిందిగా శ్రీ యూహా బక్తియార్ కోరినట్లు పాకిస్తాన్ రేడియో తెలియజేసింది.

బలహీనవర్గాలకు పరిపతి కల్పనకై డిపాజిట్ల సేకరణ

త్రివేంద్రం, మే 21: కంటవరకూ నిర్లక్ష్యంచేయబడిన రంగాలకు మరింతగా పరపతి పదుపాయాన్ని కొనసాగించడానికి గాను బాంకులు డిపాజిట్ల సేకరణపై ప్రత్యేక శ్రద్ధవహించాలని దక్షిణప్రాంతంలోని జాతీయ బాంకుల ప్రాంతీయ సంప్రదింపులసంఘం నిర్ణయించింది.

ఈ సంఘం అయిదవ సమావేశం శుక్రవారం వాడిక్కడ కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ హెచ్. ఎం. పటేల్ అధ్యక్షతనజరిగింది.

సమావేశంలోని బలహీనవర్గాలకు అత్యధికంగా మేలుకలగటానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నమొత్తాలు తీసుకునే వారికి రిజిస్ట్రేషన్, స్టాంపు డ్యూటీలనుంచి మినహాయింపు ఇవ్వాలని కూడా ఈ సమావేశం సూచించింది.

సమావేశాన్ని శ్రీ పటేల్ ప్రారంభిస్తూ, గ్రామీణ అభివృద్ధిని, వ్యవసాయరంగానికి పరపతిని కొనసాగించాలంటే వ్యవసాయ ఉత్పత్తులు తిరిగి సమాలు చేయడంపై శ్రద్ధవహించాలని శ్రీ పటేల్ సూచించారు. రుణాల సమాలు పరిస్థితి గత రెండేళ్లుగా క్షీణిస్తూనేవస్తోందని ఆయన అన్నారు. వ్యవసాయరంగానికి రుణాలు మరింతగా అందేటట్లు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలు తల్వార్ సంఘం సిఫార్సులను అమలుపరచాలనికూడా ఆయన సూచించారు.

బాధితులకు ఇళ్ళు: జూన్ 3న ప్రారంభోత్సవం

హైదరాబాద్, మే 21: దివంగతులైన పురంలో ఎప్పెన బాధితులకోసం రాష్ట్రీయ స్వయంసేవకసంఘం నిర్మించిన 100పక్కా గృహాలకు జూన్ 3వ వారంలోవిదేశీవ్యవహారాల మంత్రి శ్రీ అటల్‌బిహారీ వాజపేయి ప్రారంభోత్సవంచేస్తారని శనివారం ఇక్కడ ప్రకటించారు.

ఈ సభకు రాష్ట్రమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి అధ్యక్షత వహిస్తారు.



రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి 65వ జన్మదినోత్సవం సందర్భంగా త్రివిధ దళాల అధినేతలు శుక్రవారం కలుసుకుని జరాంతాండ్లను తెలియజేశారు. శ్రీ రెడ్డితో ముచ్చటిస్తున్న న్యూఎంబర్ చీఫ్ మార్షల్ ఎస్. కృష్ణస్వామి, లెఫ్టినెంట్ జనరల్ మల్హోత్రాలను చిత్రపటంలో చూడవచ్చును.

మహారాష్ట్ర జనతా పెజెంట్స్ పార్టీలలో చీలిక వస్తుందా?

న్యూఢిల్లీ, మే 21: జనతా పార్టీలోని వివాదాలకు మరి శ్రీ అంతులే వ్యాఖ్యానించారు. ఫలించకపోయి చ్చు. శరదా పవార్ జనతాతోకలిసి కొందరు, పెజెంట్స్ వర్కర్స్ పార్టీలోని కొందరు మహారాష్ట్ర మిశ్రమ మంత్రివర్గాన్ని అలపరచాలనే అభిప్రాయాన్ని వ్యక్తంచేసినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వసంతదాదా పాటిల్ చెప్పారు.

ఈ వర్గాలతో చర్చలు జరిపినట్లుగా వచ్చిన వార్తలను ధృవ పరుస్తూ, ఇవి ప్రధమిక చర్చలు మాత్రమేనని ఆయన అన్నారు

కాంగ్రెస్, ఇందిరా కాంగ్రెస్‌ల సమైక్యతను ప్రతిపాదించే కాంగ్రెస్ వాదులు ఎవరైనా వుంటే వారికి పెద్దరికాన్ని శ్రీ పాటిల్ ఈ మాట అన్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

శనివారం నాడు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దేవరాసింగ్ శ్రీ పాటిల్‌తో 20 నిముషాలు మాట్లాడారు. వీ. ఐ. సీ. సీ. ప్రధాన కార్యదర్శి శ్రీ కె. సీ. పంత్, మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ తిడ్కే కూడా అప్పుడు అక్కడ వున్నారు. అతరువాత ఇందిరా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. ఆర్. అంతులే కూడా శ్రీ పాటిల్‌తోనూ శ్రీ తిడ్కేతోనూ చర్చలు జరిపారు.

తమ కాంగ్రెస్, ఇందిరా కాంగ్రెస్‌ల సమైక్యతనే కోరుతున్నామని శ్రీ పాటిల్ చెప్పారు. ఈ విషయాన్ని త్వరగా తేల్చడం అవసరమన్నారు.

శనివారం నాడు జరిగిన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశానికి శ్రీ పాటిల్‌ను అభినందించలేదు. ఇందువల్ల ఆయనకు కోపంగిచ్చిందన్న వార్తలను ఆయన్ను కలుసుకున్న తరువాత శ్రీ పంత్ ఖండించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పాటిల్‌ను కలుసుకున్నది ఆయనను శాంతపరచడానికే కాదన్నారు. కార్యవర్గ సమావేశానికి సభ్యులనూ, శాశ్వత ఆహ్వానితులను మాత్రమే పిలుస్తారని శ్రీ పాటిల్ ఈ రెండింట్లో వీరిద్దరని, శ్రీ పంత్ అన్నారు.

అయితే శ్రీ పాటిల్‌ను కార్యవర్గ సమావేశానికి పిలవకుండా హీనంగా చూడటం పరిశీలించకపోయి చ్చు. శరదా పవార్ జనతాతోకలిసి మంత్రివర్గం నిర్మాణానికి ప్రయత్నిస్తే వీరిద్దరూ తప్పకుండా వ్యతిరేకించే అవకాశం వుంది. అట్లాగే శ్రీ పవార్‌ను వ్యతిరేకించే వర్గం జనతా పార్టీలో కూడా వుంది. ఇది ఇలావుంచి శ్రీ ఉత్తమరావు పాటిల్‌కు కూడా జనతా పార్టీలో వ్యతిరేకులు వున్నారు. అయినను జనతా తానను సభ పక్షం నాయకుడిగా ఎన్నుకోవడం పూర్వపు పాత కాంగ్రెస్ సభ్యులిస్తే పార్టీలో వారికి నచ్చలేదు.

ఇక పెజెంట్స్ వర్కర్స్ పార్టీలో కూడా మూడు వర్గాలు వున్నాయి. అయితే వారికి తానను సభలో 14 స్థానాలు మాత్రమే వున్నాయి. రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ పాటిల్ ఇంతవరకూ అధికారికంగా తెలిపిన సమాచారం మేరకు సంపాదించినట్లు తెలుస్తోంది. పీట నిలబడి చూస్తే కాంగ్రెస్ జనతా చెలిమికి యత్నాలు ఏవైనా జరిగితేకాని వారు అటు అటువైపుకు మారిపోయేందుకు అవకాశం కనుబడటంలేదు.

లండన్‌లో తెల్లవారిచే ఆసియా యువకుని హత్య

లండన్, మే 21: ఇక్కడ ఈస్టెండ్‌లో ఆసియా సంతతికి చెందిన ఒక యువకుడు హత్య కావింపబడి రెండు వారాలకూర్చొగా జరిగింది కాని ఈ హత్య జరిపినట్టు భావించబడుతున్న శ్వేతజాతి యువకులు మాత్రం ఇంతవరకు స్కాట్లెండ్ యార్డు పట్టుకోలేక పోయింది.

జాతి విద్వేష కారణంగా ఈహత్య జరిగినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే ఆసియన్లను కొట్టడం, దోపిడీ చేయడం, తన్నడం, కొడ్డి వెలలుగా జరుగుతూనే ఉన్నదని, ఆ పద్ధతిలోనే ఈ హత్య జరిగిందని ఆసియా సంతతి వారు చెప్పారు. వీరిలో ఎక్కువ మంది బంగ్లాదేశికు చెందిన వారున్నారు.

క్రిందటి వారం ఐదుగురు వ్యక్తులు ఈస్టెండ్‌లో నివసిస్తున్న పది, పదిహేనుమంది ఆసియన్లకు భద్రత లేదనే విషయాన్ని అధికారుల దృష్టికి తేవడానికి వర్షం కురుస్తున్నా రెండు గంటలు లండన్ వీధుల్లో పురోగేపు జరిపారు.

పోలీసులపై దుర్వర్తనాలు జరుపడం నిత్యకృత్యమని ఈస్టెండ్‌వాసుల చెబుతున్నారు, పోలీ, అనే పదాన్ని భారతీయులుకాని, పాకిస్తానీలు కాని బంగ్లాదేశ వారుకాని ఆసియన్లు అందరికీ కలిపివాడుతూ ఉంటారు.

ఆసియన్లపై దౌర్జన్యాలు చిత్రవధ జరిగినప్పుడు ఆ సంఘటనలను గురించి తమకు వెంటనే తెలియ జేయడం లేదని పోలీసులు చెబుతున్నారు. ఈ దుర్వర్తనాలకు గురైన బెంగాలీలు పోలీసులవద్దకు వెళ్ళి చెప్పుకోవడం కన్నా తమ చుట్టాల ఇంటికి వెళ్ళి అక్కడ తలదాచుకోవడమే మంచిదను కుంటున్నారని ఒక పోలీసు అధికారి తెల్పారు పైగా భాషతెలియక పోవడం అనే సమస్య కూడా ఉన్నది. కాని తమకు పోలీసులకు పేరు చేసేకా ఎవరినీ అరెస్టుచేయడం ఉండదని ఆసియన్లు అంటున్నారు.

సమాజంమారాలి: చంద్రశేఖర్ పిలుపు

న్యూఢిల్లీ, మే 21 ప్రజల సమాజంలో మార్పు తీసుకురావాలని జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ పిలుపు ఇచ్చారు. ఏప్రిల్—ఇ—అజం సుక్‌దేవ 72వ జయంతి ఉత్సవం సందర్భంగా నిర్వాటుచేసిన సమావేశాన్ని ఆయన ప్రారంభోత్సవంచేస్తూ ఈ విధంగా చెప్పారు.

దేశంలో రాజకీయ పరిస్థితి పూర్తిగా మారిపోయింది, కాని సమాజంలో మార్పు రాలేదని ఆమార్పు ప్రజలే తీసుకు రావాలని ఆయన అన్నారు. ఆకల భరత స్వాతంత్ర్య సమరయోధులసంఘం ఢిల్లీశాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వాటుచేసింది.

న్యూఢిల్లీ, మే 21: కేంద్రమంత్రులు శ్రీ వాజపేయి, శ్రీ జార్జి ఫెర్నాండెజ్‌లు ప్రయాణం చేయాల్సిన విమానం సుమారు 2 గంటలు ఆలస్యంగా ఆదివారం ఉదయం బయలుదేరి వెళ్లింది. ఢిల్లీ—ఫ్రాంక్‌ఫర్ట్—లండన్— న్యూయార్క్‌ల మార్గంలో ప్రయాణంచాల్సిన ఈ ఎయిర్—ఇండియా విమానంలో ఏదోలోపంవల్ల ఇలా ఆలస్యం అయింది.

బాగ్లాదేశ్ అధ్యక్షఎన్నికతేదీ వాయిదాకు విజ్ఞప్తి

ఢాకా, మే 21: బంగ్లాదేశ్‌లో అధ్యక్ష ఎన్నికను తాత్కాలిక ప్రభుత్వం నిర్వహించాలని ఈ ఎన్నికలలో అభ్యర్థి అయిన శ్రీ అబ్దుల్ జబార్ కోరుతున్నారు.

ఈయన జాతీయ గణోముక్త యూనియన్ అభ్యర్థి. ఎన్నిక తేదీని వాయిదా వేయాలని, మధ్యంతర కాలంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అగ్నిప్రమాదం

రాజమండ్రి, మే 21: విద్యుచ్ఛక్తి షార్ట్ సర్క్యూట్‌వల్ల నిన్న అర్ధరాత్రి కోటిలింగాల రేవువద్ద కలవ డిపో, రంపపుమిల్లు రెండు అంటుకొని దగ్ధం అయ్యాయి. అంధ్ర పేపరుమిల్లువారి నీట ఇంజన్ సహాయంతో మంటలను అదుపులోనికి తెచ్చారు. కాని కలపొయిన కలప రూ 85 వేలు విలువ ఉంటుందని అంచనా. ఈ ఓంబరు డిపో యజమాని శ్రీ వీ. వెంకటప్పయ్య కథనం ప్రకారం ఉదయం 4 గంటల సమయంలో మంటలు అదుపులోకి వచ్చాయి. ఇవి ఎలా అంటుకున్నదీ తెలియరాలేదు. (స్వ. వి.)

ఆర్థిక పరిస్థితి దిగజారడంపట్ల విబంధదేశాల ఆందోళన

హవానా, మే 21: వాళ్ళేళ్ల క్రితం మాతవ ఆర్థిక వ్యవస్థ తన లక్ష్యంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించిన అనంతరం తమ ఆర్థిక పరిస్థితి మెరుగవక పోగా, వారింతగా దిగజారి పోవటం వల్ల విబంధ దేశాలు ఆందోళన వెల్లడించాయి. ఈదేశాల సమావేశం సంఘటి సమావేశం శనివారం ఇక్కడ ముగిసింది.

అందరూ ఆమోదించిన లక్ష్యసాధనకు తగిన కార్యక్రమాలను సంపన్న దేశాలు అవలంబించడం జరుపక పోవడమే ఇందుకు కారణమని వారు ఆరోపించారు. 25 మంది సభ్యులతో కూడిన ఈ సమావేశం సంపన్న దేశాల ఆర్థిక పరిస్థితిని సమీక్షించింది. సంపన్న దేశాలు నిజమైన సవరణ బదిలీ, సరకుల కొనుగోలు నిధి, ఋణ భారం తగ్గింపుమున్నగు విషయాలపై జరుగుతున్న చర్చలలో కొంత సరళమైన ధోరణి ప్రదర్శించమని వీరు విడుదల చేసిన సమిష్టి ప్రకటనలోకోరారు

విబంధదేశాలు మరింత సమిష్టిగా వ్యవహరించాలని, ఒకరితో ఒకరు సహకరించుకోవాలని, భవిష్యత్తులో సంపన్నదేశాలతో జరిపే సంప్రదింపులలో అంతా ఒక్కటిగా వ్యవహరించాలని సమావేశం సంఘం కోరింది.

జమైకాలో బ్రిడ్జ్‌టౌన్‌లో జరుగనున్న విబంధదేశాల విదేశాంగవిత్తమంత్రుల సమావేశం కార్యాచరణ విధానం త్వరగా ఆమలుపరచేందుకు ఒక పద్ధతి రూపొందించాల్సి రావచ్చు అని సూచించింది. భారత ప్రతినిధి శ్రీ ఎస్. పి. జెయిన అధ్యక్షతన నిర్వాటైన సంఘం ఈ సంయుక్త ప్రకటనను రూపొందించింది. ఇదంతా అందరికీ క్షణికమాదంతో తయారైంది.

పారిశ్రామికవాదం, వలసవాదం, జయానిజం, వర్ణ వివక్షత, తదితర విధాలైన ఒత్తిడి విధానాలు, దోపిడీలు, విదేశీ దురాక్రమణలతో జరిపే పోరాటంలో భాగమే న్యాయవిహితంగాని ప్రపంచ వ్యవస్థతో జరిపే సంఘర్షణ కూడాయని కూడా ఈ ప్రకటన పేర్కొన్నదని.

సూచన ఆర్థిక విధానం వీలయినంత త్వరగా నిర్వాటు కావాలని, కొన్ని రంగాలలో అంతర్జాతీయ సంప్రదింపులను నిర్వహించేసి సహకార భావాన్ని పెంపొందించడం, అభివృద్ధి క్రమం అవిభాజ్యమని, సంపన్న దేశాలమీద ఆధారపడటం తగ్గించుకోవడానికి వీలుగా పర్యవసాన దేశాలు పరస్పరం సహకరించుకోవాలని 4 సూత్రాల పథకాన్ని ఆమోదించారు

విబంధ దేశాలు తమలో తమకు ఉన్న తగాదాలను వీలయినంత వరకు మధ్యవర్తుల ద్వారా పరిష్కరించుకోవాలని యుగోస్లావియా విదేశాంగమంత్రి శ్రీ జోసెఫ్ క్రోవిక్ ఒక విలేకరుల సమావేశంలో సూచించారు ఇలాంటి తగాదాలు చాలా ఉన్నాయనీ ఒక్కొక్కప్పుడు ఇవి పోయుధ పోరాటానికి కూడా దారితీస్తున్నాయని చెప్పారు.

ఉన్నత పాఠశాల భవనాల నిర్మాణం

కర్నూలు, మే 21: రు. 70 లక్షల వ్యయంతో 26 ఉన్నత పాఠశాల భవనాల నిర్మాణ పనులు జరుగుతున్నాయని కర్నూలు జిల్లా పరిషత్ విద్యాధికారి శ్రీ టి. వి. ఎస్. శాస్త్రి తెలియజేశారు. ఇప్పటివరకు 10 భవనాల నిర్మాణం పూర్తయిందని, మిగతా భవనాల నిర్మాణ కార్యక్రమం దశలవారీగా జరుగుతున్నదని ఆయన చెప్పారు.

జిల్లా పరిషత్ ఆధీనంక్రింద మొత్తం 116 ఉన్నత పాఠశాలలు వున్నాయని, 1470 మంది ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది కలరని ఆయన చెప్పారు. 1977—78 లో దాదాపు లక్ష రూపాయల విలువచేసే పైన్నుంచికరాలు 68 హైస్కూళ్లకు సప్లయి చేసినట్లు, అదివిధంగా స్కూళ్లలో నర్సరీ మరమ్మత్తులు నిర్వహించారు. 40 మేలు ఇచ్చినట్లు శ్రీ శాస్త్రి చెప్పారు. ప్రత్యేక శిక్షణా తరగతులను నిర్వహించవలసినదిగాను, ముఖ్యంగా పెద్దాయన కులాల విద్యార్థులకు రాత్రిదేశ తరగతులు నిర్వహించవలసినదిగా ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. స్వ. వి.

అనకాపల్లిలో అగ్నిప్రమాదం

విశాఖపట్టణం, మే 21: అనకాపల్లి పట్టణంలో గురువారంనాడు రెండుచోట్ల అగ్నిప్రమాదాలు సంభవించాయి. ఈ ప్రమాదంలో దాదాపు 200 ఇళ్లు దగ్ధమయ్యాయి. నష్టమారు రు. 65 లేలు అస్థికి నష్టం వాటిల్లినట్లు అంచనా.

ఆంధ్రప్రదేశ్‌లోని బియ్యము-మిల్లుల యజమానులకు విజ్ఞప్తి

1. నాణ్యమైన తవుడు మాత్రమే తయారుచేయుట ప్రస్తుతము ముఖ్య అవసరమైనది.
2. దూగర, చిట్టు మొదలుగాగల రకముల కలయిక తవుడు నాణ్యతను నెడు చేయుటయే కాక అలువంటి కల్తీ తవుడు మండి తయారు చేయబడిన మానె తీసిన తవుడు నాణ్యతి చెడి, ఇతర దేశములకు ఎగుమతికి పనికిరాకుండా ఉన్నది. తవుడు మానె తీయు మిల్లుల వారు అట్టి తవుడును ఇకముందు కొనుగోలు చేయరు.
3. ఇసుక లేక మట్టి తక్కువగాను మానె ఎక్కువగాను ఉన్న నాణ్యమైన తవుడు మాత్రమే, తవుడు మానె మిల్లులవారు ఇక ముందు కరీదు చేయుదురు. అటువంటి నాణ్యమైన తవుడుకు మించి ధర లభించుటయే కాక మానె ఎక్కువకు, ఇసుక లేక మట్టి తక్కువకు కొనుగోలు ధర మీద (ప్రతిఫలము అదనంగా లభించును.
4. తవుడు కొనుగోలుకు ఈ క్రింది నిబంధనలు మరియు ఎరతులు ఎగుమతులు అసోసియేషన్ వారిచే నిర్ణయించబడినది.
5. పచ్చి తవుడు : 16/5/8 నాణ్యత కలిగినది.
ఇసుక లేక మట్టి క్రింద ఎక్కువకు తగ్గించి ఇచ్చుట!
ఇసుక లేక మట్టి భాగము 5%పైన నుంచి 8%వరకు కొనుగోలుదార్లు (ప్రతి 1% ఎక్కువకు, 2% కొనుగోలు ధరను తగ్గించియిచ్చెదరు. ఈ భాగము 8% కు పైన ఉన్నచో ఆ తవుడును నిరాకరించెదరు.
నాణ్యతకు (ప్రతిఫలము : మానె భాగము 14% తక్కువ కాకుండా ఉండి ఇసుక లేక మట్టి భాగము 5% తక్కువ ఉన్నచో ప్రతి 1% తక్కువకు 2%కొనుగోలు ధర మీద (ప్రతిఫలము అదనముగా యివ్వబడును.
6. ఉప్పుడు తవుడు : 19/7/10 నాణ్యత కలిగినది.
ఇసుక లేక మట్టి క్రింద ఎక్కువకు తగ్గించి యిచ్చుట: ఇసుక లేక మట్టి భాగము 7% పైన నుంచి 10% వరకు (ప్రతి 1% ఎక్కువకు, 2% కొనుగోలు ధరను, 10% ఎక్కువ నుంచి 12% వరకు (ప్రతి 1% ఎక్కువకు 3% కొనుగోలు ధరకు కొనుగోలుదారులు తగ్గించి యిచ్చెదరు. ఈ భాగము 12% పైన ఉన్నచో ఆ పరుకును నిరాకరించెదరు.
నాణ్యతకు (ప్రతిఫలము : మానె భాగము 17% తక్కువ కాకుండా వుండి ఇసుక లేక మట్టి భాగము 7% తక్కువ ఉన్నచో (ప్రతి 1%తక్కువకు 2%కొనుగోలు ధరమీద (ప్రతిఫలము అదనముగా యివ్వబడును.
7. ఈ పై ఎరతులు (ప్రస్తుతమునకు అంధ్ర, కోస్తా జిల్లాలైన తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, (ప్రకాశం మరియు నెల్లూరు జిల్లాలందు 20.5.1978 తేదీ నుంచి అమలులో ఉండును. ఎట్టి పరిస్థితులలోను 1—6—1978వ తేదీ నుండి పై నిబంధనలకు, ఎరతులకు లోబడని తవుడు తీసుకొనబడదు.
8. ఆంధ్రప్రదేశ్‌లోని తవుడు నుండి మానె తీయు మిల్లుల వారు కొనుగోలు చేయు తవుడు 20—5—1978వ తేదీ నుంచి పై ఎరతులు మీదనే కొనుగోలు చేసినట్లు అర్థమవు చేసుకొనవలయును.
9. కేంద్ర, రాష్ట్రప్రభుత్వములు నాణ్యమైన తవుడు ఉత్పత్తికి, ఆ తవుడు నుండి తీయు మానె, మానె తీసిన తవుడు నాణ్యతకు ఎక్కువ (ప్రాధాన్యము యిచ్చుచున్నారు.
10. మనదేశము వంట మానె కొరత ఎక్కువగా ఎదుర్కొంటున్న (ప్రస్తుత సమయములో తవుడు మానెను శుభ్రపరచి (ప్రజలకు వంట మానెగా ఉపయోగపరచుటకు, మానె తీసిన తవుడు ఎగుమతిచేయు ఇతర దేశములయిన బర్మా, తాయిలాండు, పాకిస్తాను దేశములతో పోటీగా నిల్చి, వాటికంటే ఎక్కువ నాణ్యత అయిన మానె తీసిన తవుడు తయారు చేసి తద్వారా మనదేశ ఎగుమతులు పెంచి ఎక్కువ విదేశీమారక (ద్రవ్యము ఆర్జించుటకు (ప్రభుత్వము వారు అనేక పర్యాయ తలపెట్టుచున్నారు. ఈ పై రెండు ఆశయములు నాణ్యత గల తవుడు తయారు చేయుట వల్లనే సాధ్యపడును.
11. గవర్నమెంటువారు ఆసు గట్టి పర్యాయ తీసుకొనక పూర్వమే బియ్యము మిల్లులవారు తవుడు నాణ్యతను పెంచుటకు కృషి చేయవలెను.
12. తవుడు నుంచి మానె తీయు మిల్లులవారు నాణ్యత కలిగిన తవుడునే కొనుగోలు చేసి, దాని నుంచి నాణ్యమైన తవుడు మానెను మరియు నాణ్యమైన మానె తీసిన తవుడును ఉత్పత్తి చేసి వాటి ఎగుమతులు పెంచుటకు కృతనిశ్చయులై యున్నారు.
13. ఈ పై ఆశయములు నెరవేరుటకు బియ్యము మిల్లుల యజమాన్యములవారు, తవుడు వ్యాపారస్తులు, తవుడు నుంచి మానె తీయు మిల్లులవారితో సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేయుచున్నాము.

ఆంధ్రప్రదేశ్ రైసు బ్రాను సాల్వెంటు ఎక్స్ట్రాక్టర్సు అసోసియేషన్

జైల్లో భుట్టో నిరాహారదీక్ష

రావల్పిండి, (పాకిస్తాన్) మే 21 పాకిస్తాన్ మాజీప్రధాని జుల్ఫికర్ అలీభుట్టో రావల్పిండి జైల్లో గత నాలుగు రోజులుగా నిరాహార దీక్ష జరుపు తున్నట్లు ఆయన న్యాయవాది శనివార నాడిక్కడ చెప్పారు.

భుట్టో మరణ శిక్ష విధించబడి(పస్తుతం జైలులో వున్నారు గత బుధవారం నాడు ఆయన సుప్రీంకోర్టులోఅప్పీలువివరణ సందర్భంగా రావల్పిండి జైలుకి మార్చారు.

జైల్లో పరిస్థితులు బాగు లేవందుకు నిరసనగా (పసిక్యూషన్ కేసులు పెట్టబడ్డాయని, మిగిలిన వారితో కూడ చర్చ తీసుకోవడం జరుగుతుందనీ ఆయన చెప్పారు. కాలేజీకు సేకరించిన భూముల ధర కట్టే విషయంలో కూడ తబ్బిళ్లు జరిగాయన్నారు.

కాలేజీలో దెబ్బతిన్న యంత్రాలనీ మరమ్మతు చేయించి, కాలేజీవారు విమిత్తం ఆర్థిక కార్యక్రమాలు అమలు పరచటానికి జిల్లా కలెక్టర్లు అంగీకరించారని ఆయన తెలియచేశారు.

రిజర్వేషన్లసమస్యపై జైళ్లనింపేఉద్యమం

పట్నా, మే 21: వెనుక పడిన తరగతుల వారికి ఉద్యోగాలలో రిజర్వేషన్ నిర్మాణాన్ని నెలాఖరులోగా అమలు చేయని పక్షంలో జైళ్లనింపే, ఉద్యమం (ప్రారంభించ గలమని వెనుక పడిన తరగతుల వారి సమాఖ్య శుక్రవారంనాడు హెచ్చరించింది.

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని కేంద్ర నాయకులు మార్చడానికి లాబమ అంగీకరించ బోవని సమాఖ్య అధ్యక్షుడు శ్రీరామ్ ఆశ్రయ్ సింగ్ విలేకరులతో అన్నారు.

26 శాతం ఉద్యోగాలను వెనుకపడిన తరగతుల వారికి రిజర్వు చేయాలన్న (ప్రభుత్వ నిర్ణయాన్ని ఉన్నత కులాలవారి ఒత్తిడివల్ల ముఖ్యమంత్రి శ్రీ కర్పూరీ ఠాకూర్ అమలు చేయలేక పోతున్నారని చెప్పారు.

ఈ విషయంపై త్వరిత నిర్ణయం జరిపేటట్లు కేంద్ర హోంశాఖామంత్రి శ్రీ చరణ సింగ్‌తో సంప్రదించి చేయాల్సి ఉన్నదని, ఆయన అనారోగ్యంగా ఉన్నారణాన సంప్రదించడం ఆలస్యం అయిందని శ్రీ సింగ్ అన్నారు

వియన్నాలో నిరాయుధీకరణ చర్చలు: వాజ్‌పేయి సూచన

న్యూఢిల్లీ, మే 21: నిరాయుధీకరణ, జోలోపాలో ఆగ్రరాజ్యాల మధ్య కుదిరిన ఏయోధ్య, ఉద్రిక్తతల తగ్గింపును (ప్రపంచంలోని ఇతర (ప్రాంతాలకు కూడా విస్తరించడం మన్నను విషయాలపై విదేశాన్నాలో తగిన ఆస్ట్రేలియన్ నాయకులతో చర్చించ గలమని విదేశ వ్యవహారాలమంత్రి శ్రీ అటల్‌బిహారీ వాజపేయి ఆదివారం ఇక్కడ అన్నారు.

వియన్నాను బయలు దేరేముందు విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ ఆస్ట్రేలియా అనుసరిస్తున్న తటస్థవిధానం రెండు బలమైన కూటాల మధ్య వారధిగా ఆదిశాన్ని తీర్చిదిద్దిందని శ్రీ వాజపేయి అన్నారు.

ఆదిశితో భారత సంబంధాలకు సంబంధించినంతవరకు రెండు దేశాలమధ్య ద్వైపాక్షిక సమస్యలంటూ వీవీ లేవని, ఇప్పుడున్న సత్సంబంధాలను మరింత బలపరచుకునేందుకు తమను (ప్రయత్నించనున్నదని చెప్పారు.

కేరళలో విద్యుచ్ఛక్తి సిబ్బంది సమ్మెఫలితంగా రు. కోటి నష్టం

త్రివేంద్రం, మే 21 విద్యుత్మండలికి చెందిన ఒక వర్గంవారు ఆదివారం నాటికి 18 లో అలగా సమ్మె జరుపుతున్నారు. సమ్మెదారుల విద్రోహ చర్యల ద్వారా విద్యుత్ లైనులు విద్యుత్ స్తంభాలు ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసం అయినందున విద్యుత్మండలికి కోటిరూపాయలవరకు నష్టం వాటిల్లినట్లు కేరళవిద్యుచ్ఛక్తిశాఖ మంత్రి పీ. కె. వాసుదేవన్ నాయర్ తెలియజేశారు.

ఎయిర్ మార్షల్ నరసింహన్ మృతి

బెంగళూరు, మే 21: ఎయిర్ మార్షల్ కె. నరసింహన్ (రిటైర్) గత రాత్రి ఇక్కడ అనారోగ్యంతో మరణించారు.

త్వరలో చౌక ధరలకు మందులు

అలోబాదు, మే 21: ఆసియాఖండంలోదేశంలో మందులు పుష్కలంగా, చౌక ధరలకులభించగలవని కేంద్ర పెట్రోలియం, రసాయనాల మంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ తెల్పారు.

ఆయన నిన్న సాయంత్రం ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తమ మంత్రిత్వశాఖ సాధించిన ముఖ్య కార్యాలలో ఒకటి పోటీసంఘం నివేదికను ఆమోదించడమేనని చెప్పారు. ఈ నివేదిక చాలా లోపాలతో ఉన్నప్పటికీ సమర్థించబడిందని, కాని ఎవరూ దానిని పట్టించుకోలేదని, అయితే ఈ మంత్రిత్వ శాఖవేసిన వెంటనే నివేదికను పరిశీలించి దానిని (ప్రభుత్వంచే ఆమోదించేటట్టు తెలియజేశారు.

నివేదిక ఆమోదింపబడినందున, త్వరలోనే (ప్రభుత్వరంగం కర్మాగారాలకు అనేక రకాల మందులు తయారుచే

పరీక్షా పత్రాలు దిద్దడానికి ఇచ్చే ప్రతిఫలం సమస్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 21:

పరీక్షా పత్రాలు దిద్దినందుకు అధ్యాపకులకు ఇచ్చే ప్రతిఫలం అన్ని విశ్వవిద్యాలయాలలోను ఒకే విధంగా ఉండటానికి వీలుగా విశ్వ విద్యాలయాలవారు ఇచ్చే మొత్తాన్ని గూర్చి ప్రభుత్వానికి తెలపాలని రాష్ట్ర ప్రభుత్వం తెలియచేసినదని విద్యామంత్రి శ్రీ కె. వెంకటరామారెడ్డి ఇవాళ సచివాలయంలో పత్రికల వారికి చెప్పారు. ఇదివరకు యు. జి. సి. హైస్కూళ్లు ఇచ్చినప్పుడు పరీక్షా పత్రాలు దిద్దడానికి దేనే ఇవ్వడం లేదన్నారు. ఇప్పుడు వారి సమ్మతితో ప్రభుత్వం, విశ్వ విద్యాలయాలు అందుకు ప్రతిఫలం విధిగా నిర్ణయించుకున్నారు.

పబ్లిక్ పరీక్షల్లో వచ్చిన పరీక్షాపత్రాలు దిద్దినందుకు ప్రతిఫలం పెట్టాలి గాని, క్లాసు పరీక్షలు, లేక పరీక్షల పర్యవేక్షణకు ప్రతిఫలం ఇవ్వరాదు.

ఆంధ్ర విశ్వ విద్యాలయాల అధ్యాపకులు సమ్మె చేస్తామని బెదిరిస్తున్నారని ఆంధ్ర విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ ఎం. ఆర్. అప్పారావు ప్రభుత్వానికి తెల్పిన తర్వాతనే ఉత్తర్వు ప్రభుత్వం జారీ చేసింది.

రామస్వామి మృతిపై తూర్పు గోదావరిజిలా పరిషత్ సంతాపం

కాకినాడ, మే 21 ఆంధ్రప్రదేశ్‌కాంగ్రెస్ సంస్థ మాజీ అధ్యక్షుడు శ్రీ తోట రామస్వామి ఆకస్మిక మృతిపట్ల సంతాపాన్ని ప్రకటిస్తూ తూర్పుగోదావరిజిల్లా పరిషత్తు బుధవారాన్ని అమోదించింది.

శ్రీ రామస్వామి స్మృత్యర్థం సమావేశం రెండు నిముషాలుసేపు మౌనాన్నిపాటించింది.

అంతకుముందు సమావేశంలో పలువురు సభ్యులు శ్రీ రామస్వామిని 'అజాతశత్రువుగా' పేర్కొన్నారు. ఆయనచేసిన విశిష్ట సేవలకు నివాళి అర్పించారు.

'ఆప్రిల్ ఎక్స్‌ప్రెస్' (ఆదోనినుంచి హైదరాబాదుకు) సూపర్ ఎక్స్‌ప్రెస్‌కు ఇటీవల ఆదోని లాన సభ్యుడు శ్రీ పాల్వి సత్యనారాయణ ప్రారంభం చేశారు. వారి పక్కన ఆదోనిఆర్.టి.సి డిస్ట్రిక్ట్ మేనేజరు శ్రీ కె. పుల్లయ్య ఉన్నారు.

న్యాయమూర్తుల నియామకంలో ఇందిర అధికార దుర్వినియోగం: షా విమర్శ

న్యూఢిల్లీ, మే 21 ఇద్దరు హైకోర్టు న్యాయమూర్తుల నియామకం విషయంలోను, రిజర్వు బాంకు, పంజాబు నేషనల్ బాంకు ప్రధానాధికారుల నియామకం విషయంలోను పూర్వ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ తమ అధికారాన్ని దుర్వినియోగం చేశారని న్యాయమూర్తి శ్రీ షా తమ ప్రథమ వాత్సరిక నివేదికలో అభిప్రాయపడ్డారు.

ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ అల్ నేన్. అగర్వాల్‌ను ధృవీకరించాలని చేయబడిన సిఫార్సును శ్రీమతి గాంధీ అంగీకరించలేదని, అలాగే బొంబాయి హైకోర్టున్యాయమూర్తిగా శ్రీ లలిత్ పదోన్నతాన్ని పొందేందుకు కూడా అవి తిరస్కరించవలసిందని న్యాయమూర్తి తమ నివేదికలో పేర్కొన్నారు.

రిజర్వు బాంకు గవర్నరుగా శ్రీ కె. ఆర్. పురీని, పంజాబ్ నేషనల్ బాంకు చైర్మన్‌గా శ్రీ టి. ఆర్. తురీని నియమించవలసినదిగా అప్పటి ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రమణ్యంమీద శ్రీమతి గాంధీ ఒత్తిడి తెచ్చి తమ మాట నెగ్గించుకున్నారని, ఇది పరిపాలనా సంబంధమైన కార్య విధానానికి, సదాచారానికి విరుద్ధమని న్యాయమూర్తి శ్రీ షా అభిప్రాయపడ్డారు.

కుటీప్ వాయిల్ కేసులో తీర్పు ఇస్తూ ప్రభుత్వ దోరణని నిశితంగా విమర్శించడం శ్రీ అగర్వాల్ చేసిన తప్పని, అందువల్లనే ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా ధృవీకరించవలసిన శ్రీ అగర్వాల్‌ను ఇవిన్స్ జడ్జిగా రిటర్న్ చేయడం జరిగిందని న్యాయమూర్తి శ్రీ షా వివరించారు. ఇది కేసుమీ శ్రీ అగర్వాల్‌లో కలిసి వివరణ చేసిన న్యాయమూర్తి శ్రీ రంగరాజనను ఢిల్లీ హైకోర్టునుండి బదిలీ చేయడం జరిగిందని కూడా శ్రీ షా అన్నారు.

సంధ్యాల సహకార చక్కెర ఫ్యాక్టరీబోర్డు అధ్యక్షునిగా శ్రీ పెండేకంటి

సంధ్యల, మే 21 : హైకోర్టు ఉత్తర్వుల నమసరించి సంధ్యల సహకార చక్కెర ఫ్యాక్టరీ డైరక్టర్ల బోర్డు అధ్యక్షునిగా శ్రీ పెండేకంటి వెంకట సుబ్బయ్య పదవి బాధ్యతలను స్వీకరించారు.

ఇందిరను విచారించడానికి ప్రత్యేకట్రిబ్యునల్: రాయ్‌డిమాండ్

పట్నా, మే 21 : శ్రీమతి ఇందిరా గాంధిని, ఎమర్జన్సీ అత్యాచారాలకు బాధ్యులైన ఇతరులను విచారించేందుకు ప్రత్యేక ట్రిబ్యూనల్ ఏర్పాటు చేయాలని బీహారు జనతా యువమోర్చా సంఘటనా కార్యదర్శి శ్రీ ఎస్. రాయ్ కోరారు.

నెలరోజుల్లోగా వీరిని ఆరెస్టుచేసి ఆ ప్రత్యేక ట్రిబ్యూనల్ ఎదుట విచారణకు నిలుపకపోతే జూన్ 18 నుంచి అందుకోసం ఒక ఆందోళన ప్రారంభించ గలదని ఆయన హెచ్చరించారు. జూన్17, 18తేదీలలకి పుజనీర్ పూర్‌లో జరుగనున్న మూర్చా సమావేశంలో ఇందుకు పిలుపు నిస్తారని చెప్పారు.

జూన్ 6న నియంతృత్వ వ్యతిరేక దినం పాటించి, ప్రతిజిల్లా కేంద్రం లోను పూలదండలు అర్పించగలమని చెప్పారు. షాకమిషన్ దోషులుగా పేర్కొన్నవారిపై చర్యలు తీసుకోడంలో కేంద్రం జాప్యం చేస్తే అది ప్రమాదకరమైన పరిస్థితికి దారి తీస్తుందని అన్నారు. అదంతా మరచిపోయి వారిని మన్నించ్చామనే దోరణ కొందరు రాజకీయ వాదులలో కనుపిస్తోందని ఆయన ఆరోపించారు.

శ్రీమతి గాంధీని అరెస్టు చేస్తే దేశవ్యాప్తమైన ప్రతిఘటనోద్యమం ప్రారంభిస్తామనే ఇందిరాకాంగ్రెస్ వారి బెదిరింపులను పట్టించుకోవక్కర లేదన్నారు.

దేశంలో సైనిక పాలనకు అవకాశం లేదు: రామయ్య భావం

కలకత్తా, మే 21 : దేశంలో సైనిక పాలన వచ్చే అవకాశం కనిపించడని జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ మధుదండావతే నిన్న అన్నారు.

దేశంలో రాజకీయ అస్థిరత్వం నెలకొన్నకారణంగా ప్రభుత్వాన్ని సైన్యం హస్తగతం చేసుకునే అవకాశం లేకపోలేదని శ్రీ సంబూద్రిపాద్ అన్నమాటపై ఆయన ఈ వ్యాఖ్య చేశారు. ఆయన ఢిల్లీనుంచి గాంగ్‌టక్ వెడుతున్నారు.

శ్రీ సంబూద్రిపాద్‌తో తాను ఎకీభవించనని, పార్లమెంటు లోను, చాలా రాష్ట్రాలలోను జనతాపార్టీ బాగా మెజారిటీలో ఉండటమే అందుకు కారణమని శ్రీ రామయ్య అన్నారు. దేశంలో రాజ్యాంగ ప్రతిష్ఠంభన ఏదీ నిర్మాణమవదని, అలా నిర్మాణమే సూచన కూడా కనిపించదని, ప్రజలు ప్రజాస్వామ్య వ్యవస్థ ఉండాలన్న పట్టుదలతో ఉన్నారని ఆయన అన్నారు.

షాకమిషన్ పైరిట్: అఫిడవిట్ మార్చుకు హైకోర్టు అనుమతి

బెంగుళూరు, మే 21 : ఎమర్జన్సీ కాలంలో శ్రీ లాంన్స్ ఫెర్నాండెజ్ డినెన్సన్, ఆయనపై చిత్రహింసలు జరపడం గురించి షా కమిషన్ విచారణ జరుపకుండా 'స్టే' ఇవ్వవలసిందిగా నలుగురు పోలీసు అధికారులు దాఖలు చేసిన అఫిడవిట్ సరిచేసి సమర్పించడానికి కర్ణాటక హైకోర్టు అనుమతించింది.

ఈ కేసు ప్రాథమిక విచారణను జస్టిస్ యు. యస్. నాసేర్గి 25వ తేదీకి వాయిదా వేశారు.

శ్రీ లాంన్స్ కేసులో ఆరోపణలకు సమాధానం చెప్పడానికి జస్టిస్ షా ఈనలుగురు పోలీసు అధికారులకు సమన్లు జారీ చేశారు. షా కమిషన్ తిరిగి 24వ తేదీన విచారణ ప్రారంభిస్తుంది.

లాంన్స్ అరెస్టుకు సంబంధించి పీటిఎస్ దరుల పాత్ర ఏమిటో అఫిడవిట్‌లో పేర్కొనలేదని, జస్టిస్ షా ఉత్తర్వుల వివరం కూడా తెల్పలేదని న్యాయమూర్తి శ్రీ నాసేర్గి అన్నప్పుడు అఫిడవిట్ సవరించడానికి పీటిఎస్ దరుల తరఫున న్యాయవాది అనుమతి కోరారు.

నేడే తప్పక చూడండి!

మాట్లాడకు! పోట్లాడేస్తాను

మనవడికోసం కొడుకుపెళ్ళి చేశాడు! కాని కోడలు తన్ని కెవేదం తీసింది! ఏంచేశాడు?

అంజలీపిక్చర్స్ సమర్పణ

కన్నవారిల్లు

పెద్దిరాజు పెద్దిరాజు

NAVRANG - అదినారాయణరావు

ఎక్సెటిలిజీ

మనంగి కరుణం! మీరుకూడా పట్టుభద్రులగుటకు తగిన అవకాశమును పొందుడు. మీ ప్రస్తుతపు చదువు ఎంతయినను పర్వాలేదు.

- ★ బి. ఏ., బి. కాం., ఎం. ఏ. కోర్సులు మీ కొరకు మైసూరు విశ్వవిద్యాలయము కల్పించుచున్నది.
- ★ మీలో 25 సం. పైబడినవారు బి. ఏ., బి. కాం. లలో చేరవచ్చును. మరియు 35 సం. పైబడినవారు ఎం. ఏ. లో చేరవచ్చును.
- ★ తమిళము, తెలుగు, మలయాళము, హిందీ, కన్నడము లేక ఫ్రెంచి భాషలలో ఏదైన నొకదానిని ఎన్నుకొనవచ్చును.
- ★ మాధ్యమం ఇంగ్లీషు మాత్రమే.
- ★ పరీక్షా కేంద్రములు:— మద్రాసు, బెంగుళూరు, మైసూరు.
- ★ మా ట్యూటోరియల్సు పోస్టులు మరియు (ప్రత్యేకమగు ట్యూషనులు) యివ్వగలరు.
- ★ వందలమంది చేరి యున్నారు. మించిపోయిన తరుణం రాదు. మా విద్యార్థులు చాలమంది జయమైన రిజల్టు పొందుచున్నారు.
- ★ ఎం. ఏ., ఎం. కాం. వెంకటేశ్వర విశ్వవిద్యాలయం కోర్సులకు కూడా ట్యూషనులు యివ్వబడును.
- ★ ప్రస్పెక్టస్ రూ. 2/— మాత్రమే.

Phone : 81602

KRISHNA TUTORIALS

51 Chella Pilliar Koil st.,

Royapettah, Madras - 600 014.

జూన్ విడుదల!

పి.ఎస్.ఆర్. పిక్చర్స్ వారి

అడవి మనుషులు

ఈస్ట్‌మన్ కలర్ - సినిమాస్కోప్

A

* దర్శకత్వం: G.K.మూర్తి B.A., * నిర్మాత: పింజల సుబ్బారావు * సంగీతం: సత్యం * ఫొటోగ్రఫీ: పి. దేవరాజ్ *

VIJAYA